సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి

జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలి

భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి

కృష్ణకాలనీ, నవంబర్ 26 : ఎలాంటి జీతభత్యాలు లేకుండా ప్రజా సేవ చేస్తున్న జర్నలిస్టులకు వెంటనే ఇళ్లస్థలాలు ఇవ్వాలని మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డి డిమాండ్ చేశారు. మంగళవారం ఆయన దీక్షా దివస్ సన్నాహక సమావేశంలో మాట్లాడారు. తాను ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు జిల్లాలో పనిచేస్తున్న అర్హులైన 50మంది జర్నలిస్టులకు గత సంవత్సరం ఇండ్ల స్థలాలకు పట్టాలిచ్చినట్లు తెలిపారు. గణపురం మండలం గాంధీనగర్‌లో వారికి ఇంటి స్థలాలకు భూమి కూడా చూపించానన్నారు. కానీ, కొందరు నాయకులు తమ స్వలాభం కోసం జర్నలిస్టులకు భూమి ఇవ్వకుండా రాజకీయం చేస్తున్నారన్నారు. తమకు పట్టాలు, ఇంటి స్థలాలు ఇవ్వాలని స్థానిక ఎమ్మెల్యేను కోరుతున్నా సంవత్సర కాలంగా తిప్పుకుంటున్నాడని ఆరోపించారు. వెంటనే జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. సమావేశంలో బీఆర్ఎస్ అర్బన్ అధ్యక్షుడు కటకం జనార్దన్, మున్సిపల్ చైర్‌పర్సన్ సెగ్గం వెంకటరాణీ సిద్ధు, వైస్ చైర్మన్ గండ్ర హరిశ్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ మేకల సంపత్‌కుమార్‌యాదవ్, మున్సిపల్ ఫ్లోర్‌లీడర్ నూనె రాజు, కౌన్సిలర్లు కొత్త హరిబాబు, మేకల రజితామల్లేశ్, బానోత్ రజితా జమ్మూలాల్, ఎడ్ల మౌని కా శ్రీనివాస్, మంగళపల్లి తిరుపతి, ముంజంపల్లి మురళీధర్, దార పూలమ్మ, అర్బన్ యూత్ అధ్యక్షుడు బుర్ర రాజు, టీజేఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు మాడ హరిశ్‌రెడ్డి పాల్గొన్నారు.

మృతుడి కుటుంబ సభ్యులతో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి, నాగజ్యోతి

భద్రయ్య కుటుంబానికి అండగా ఉంటాం

మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి

తాడ్వాయి, నవంబర్ 26 : తెలంగాణ మలిదశ ఉద్యమకారుడు ఎనగంటి భద్రయ్య ఇటీవల మృతి చెందగా ఆయన కుటుంబాన్ని మంగళవారం నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి ములుగు మాజీ జడ్పీచైర్‌పర్సన్ బడే నాగజ్యోతితో కలిసి పరామర్శించారు. భద్రయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. బాధిత కుటుంబానికి రూ.20వేల ఆర్థిక సాయాన్ని అందజేశారు. భద్రయ్య కుటుంబానికి బీఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని పెద్ది తెలిపారు. ఆయన వెంట మేడారం ట్రస్ట్ బోర్డు మాజీ చైర్మన్ కాక లింగన్న, మండల అధ్యక్షుడు దండుగుల మల్లయ్య, సీనియర్ నాయకులు పోరిక గోవింద్‌నాయక్, రామసహాయం శ్రీనివాస్‌రెడ్డి, దిడ్డి మోహన్‌రావు, పైడిపల్లి అశోక్, బాపిరెడ్డి, స్వరూప, చిన్నక్క, కుమార్, రమేశ్‌రెడ్డి, దాసు, బాబురావు, మధు, శివరాజ్, సమ్మిరెడ్డి, శ్రీధర్, రత్నసింగ్, ఇంద్రారెడ్డి, చలమయ్య, ఎల్లయ్య, నరేశ్ ఉన్నారు.

రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు చేపట్టాలి

కాటారం, నవంబర్ 26 : రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు చేపట్టాలని కాటారం డీఎస్పీ రామ్మోహన్‌రెడ్డి పోలీస్ అధికారులకు సూచించారు. మంగళవారం తన కార్యాలయంలో సబ్ డివిజన్ పరిధిలో నిత్యం ప్రమాదాలు చోటుచేసుకుంటున్న రహదారుల వివరాలు, నివారణ కోసం తీసుకోవాల్సిన చర్యలపై సమీక్ష నిర్వహించారు. అనంతరం కాటారం, మహదేవపూర్ ప్రధాన రహదారిపై ఏర్పడిన బ్లాక్ స్పాట్ ప్రమాద ప్రాంతాలను కాటారం సీఐ నాగార్జునరావు, మహదేవపూర్ సీఐ రాంచందర్‌రావులతో కలిసి సందర్శించారు. అనంతరం రోడ్డు విస్తరణ పనులను పరిశీలించి ప్రమాదాలు, లారీ పార్కింగ్ సమస్యలను తగ్గించేందుకు చేపట్టాల్సిన చర్యలపై చర్చించారు. సమావేశంలో ఎస్సైలు అభినవ్, పవన్‌కుమార్, ఆర్‌అండ్‌బీ అధికారులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

హ్యాండ్ బాల్ టోర్నీలో కాటారం అకాడమీ విజేత

కాటారం, నవంబర్ 26 : సిరిసిల్లలో జరిగిన ఉమ్మడి కరీంనగర్ జిల్లా స్థాయి జూనియర్స్ హ్యాండ్ బాల్ టోర్నమెంట్‌లో కాటారం ట్రైబల్ హ్యాండ్ బాల్ అకాడమీ క్రీడాకారులు విజేతగా నిలిచినట్లు అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి లక్ష్మణ తెలిపారు. అండర్-19 విభాగంలో జరిగిన పోటీల్లో వివిధ జిల్లాల నుంచి 25 జట్లు పాల్గొనగా, కాటారం జట్టు ప్రథమ స్థానంలో నిలిచి ట్రోఫీ సాధించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ బీ లాలు తెలిపారు. వారిని వైస్ ప్రిన్సిపాల్ రాజేందర్, జూనియర్ వైస్ ప్రిన్సిపాల్ మాధవి, పీడీ మహేందర్, పీఈటీ శ్రీనివాస్, కోచ్ మూల వెంకటేష్, ఉపాధ్యాయులు అభినందించారు.

బాబోయ్ ఇసుక లారీలు..!

నిత్యం ట్రాఫిక్‌జామ్ .. ఇబ్బందుల్లో ప్రయాణికులు

వాజేడు, నవంబర్ 26 : మండలంలోని చెరుకూరు నుంచి ధర్మవరం గ్రామానికి వెళ్లే ప్రధాన రహదారిపై నిత్యం ఇసుకలారీలు తిరుగుతుండడంతో ట్రాఫిక్‌కు ఇబ్బందులు ఏర్పడుతున్నాయి. ట్రాఫిక్ జామ్ అయ్యి బస్సులతోపాటు ప్రైవేట్ వాహనాదారులు ఇబ్బందులు పడుతున్నారు. గంటల తరబడి వేచి ఉండాల్సిన పరిస్థితి నెలకొంటుంది. దీనికి తోడు ఇసుక లారీలు ఓవర్ లోడ్‌తో వెళ్తుండడంతో రోడ్డు సైతం దెబ్బతిని ప్రమాదకరంగా మారుతున్నాయి. మంగళవారం ట్రాఫిక్ జామ్ కావడంతో ప్రయాణికులు ఇబ్బందులు పడ్డారు. అధికారులు స్పందించి ఇసుక లారీలను కట్టడి చేయాలని స్థానికులు కోరుతున్నారు.

ధర్మవరం-చెరుకూరు మధ్యలో ఇసుకలారీలతో ట్రాఫిక్ జామ్ కావడంతో నిలిచిన వాహనాలు



దెబ్బతిన్న చెరుకూరు, చింతూరు ప్రధాన రహదారి

CHANGE OF REGISTERED OFFICE ADDRESS

SABIO INFOTECH PRIVATE LIMITED, a Private Limited Company, registered under the Companies Act, 2013, bearing Corporate Identity Number (CIN): **U72900AP2017PTC104910.**
We hereby notify that the Registered Office of SABIO INFOTECH PRIVATE LIMITED has been shifted to a new address with effect from **26-04-2024.** The new address is as follows.
New Registered Office Address:
1734 Metro Pillar, Beside Big C Mobile Store, V Square building 2nd floor, Madhapur, Hyderabad, Ranga Reddy (D), Hyderabad-500033.
All future correspondence should be sent to the new address. Kindly update your records accordingly.
For and on behalf of the Board of Directors,
SABIO INFOTECH PRIVATE LIMITED
Sd/- **NARAINAIN ADAVALA** Managing Director

VAAGDEVI PHARMACY COLLEGE AUTONOMOUS
(Sponsored by Viswambhara Educational Society)
Approved by PCI, Affiliation to JNTUH
P.O. Bollikunta, Warangal-506 005 (Telangana State).
Cell: 7799096969
email: principalpharmacy@vaagdevi.edu.in, vaagdevipharmacy@gmail.com

NOTIFICATION FOR FACULTY RECRUITMENT PROFESSORS, ASSOCIATE PROFESSORS & ASSISTANT PROFESSORS

Faculty Positions in the following Departments
Pharmaceutics, Pharm. Analysis / Chemistry, Pharmacy Practice, Pharm.D, Pharmacology & Pharmacognosy
ELIGIBILITY & PAY SCALE: AS PER PCI NORMS
Interested Candidates may attend along with their resumes and original certificates, Pan, Aadhar, Three Pass port size photos on or before 29-11-2024.
Date: 26-11-2024 **Sd/- Secretary & Correspondent**
WWW.VAAGDEVIPHARMACYCOLLEGE.COM

‘డబుల్’ వేదన..

- **ఖమ్మంపల్లి-భూపాలపల్లి రోడ్డు ముందుకు సాగేనా..?**
- **గత ప్రభుత్వ హయాంలో రూ.29 కోట్లు మంజూరు**
- **ఫారెస్టు క్లియరెన్స్ రాక నిలిచిపోయిన రోడ్డు**
- **పూర్తయితే తగ్గనున్న దూరభారం**

తాడిచెర్ల-భూపాలపల్లి అటవీ ప్రాంతంలోని రోడ్డు

మల్హర్, నవంబర్ 26 : దేవుడు వరమిచ్చినా.. పూజారి కరుణించలేదన్నట్టుగా మంథని నియోజకవర్గంలోని మల్హర్ మండలం ఖమ్మంపల్లి – భూపాలపల్లి వరకు డబుల్ రోడ్డు నిర్మాణం మధ్యలోనే నిలిచిపోయింది. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో అప్పటి మంథని ఎమ్మెల్యే పుట్ట మధుకర్ సీఎం కేసీఆర్ దృష్టికి తీసుకవెళ్లి మంథని నుంచి భూపాలపల్లి జిల్లాకు దూరభారం తగ్గించేందుకు ముత్తారం, మల్హర్ మండలాల మీదుగా అటవీ మార్గంన భూపాలపల్లి జిల్లా కేంద్రం వరకు డబుల్ రోడ్డు నిర్మాణం కోసం రూ.29 కోట్లు మంజూరు చేయించారు. ఆ వెంటనే పనులు కూడా చేపట్టారు. తాడిచెర్ల నుంచి భూపాలపల్లి వరకు ఈ డబుల్ రోడ్డు నిర్మాణం పూర్తయితే మంథని నుంచి భూపాలపల్లి జిల్లా కేంద్రం వరకు దూరభారంతో పాటు వ్యయ ప్రయాసాలు తగ్గనున్నాయి. ఇప్పుడు కాటారం మీదుగా భూపాలపల్లికి వెళ్లాలంటే దాదాపు 50 కిలోమీటర్లు ప్రయాణం చేయాల్సి ఉంటుంది. ఈ రోడ్డు పూర్తయితే కేవలం 30 కిలోమీటర్లు ప్రయాణంలో భూపాలపల్లికి చేరుకోవచ్చు. అంతగాక గ్రామీణ ప్రాంతాలు అభివృద్ధిలోకి వచ్చి వ్యాపార సంస్థలు వెలిసి ఎంతోమంది జీవితాలు మారనున్నాయి. ఆ ఉద్దేశంతోనే గత ప్రభుత్వ హయాంలో రోడ్డు నిర్మాణం చేపట్టగా కిషన్‌రావుపల్లె వరకు రూ.12 కోట్ల రోడ్డు పనులు పూర్తయ్యాయి. కిషన్‌రావు పల్లె నుంచి రోడ్డు నిర్మాణం ముందుకు సాగాలంటే అటవీ మార్గంలో ఉన్న చెట్లను తొలగించాల్సి ఉంటుంది. అందుకు అటవీ శాఖకు పెనాల్టీ కింద రూ.4.67 కోట్లు చెల్లించాల్సి ఉంది. అంతలోనే ఎన్నికలు రావడంతో రోడ్డు నిర్మాణం అర్ధంతరంగా నిలిచిపోయింది. ఈ రోడ్డు పూర్తయితే ఉపాధి అవకాశాలు లభిస్తాయనుకున్న గ్రామీణ ప్రజల ఆశలు అడియాశలయ్యాయి. ప్రభుత్వంలో కీలక హోదాలో ఉన్న మంత్రి శ్రీధర్‌బాబు ఈ రోడ్డు నిర్మాణంపై దృష్టి సారించి త్వరగా పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని ఈ ప్రాంత ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

కాళేశ్వరంలో భక్తుల సందడి

మహదేవపూర్(కాళేశ్వరం), నవంబర్ 26 : కాళేశ్వర ముక్తీశ్వర క్షేత్రానికి మంగళవారం భక్తులు భారీగా తరలివచ్చారు. ఈ సందర్భంగా స్వామి వారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు చేశారు. ముందుగా సమీపంలోని గోదావరి నదిలో పుణ్య స్నానాలు ఆచరించారు. స్వామి వారిని, అమ్మవారిని దర్శించుకొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. అర్చకులు నగేశ్‌శర్మ, ఫణింద్ర పాల్గొన్నారు.

ప్రథమ్ ఎడ్యుకేషన్ ఆధ్వర్యంలో నేడు జాబ్ మేళా

చిట్యాల, నవంబర్ 26 : ప్రథమ్ ఎడ్యుకేషన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో బుధవారంమండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు ఫౌండేషన్ కో ఆర్డినేటర్ బాబు మైసా ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 9 నుంచి సాయంత్రం 4గంటల వరకు జాబ్ మేళా ఉంటుందన్నారు. వివరాలకు 90146 97041, 63055 63448ను సంప్రదించాలన్నారు.

వీసీలో పాల్గొన్న అధికారులు

ములుగురూరల్, నవంబర్ 26 : ధాన్యం కొనుగోలు ప్రక్రియపై సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రులు, సీఎస్, పౌర సరఫరాలశాఖ అధికారులు వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ములుగు కలెక్టరేట్ నుంచి ఈ వీసీలో కలెక్టర్ టీఎస్ దివాకర, ఏటూరునాగారం ఐటీడీఏ పీవో చిత్రామిశ్రా, అదనపు కలెక్టర్ మహేందర్‌జీ, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

రాజ్యాంగ ప్రదాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్

వెంకటాపూర్, నవంబర్ 26 : రాజ్యాంగ ప్రదాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ అని ఎంపీడీవో మూడు రాజు అన్నారు. మంగళవారం మండలంలోని వెంకటాపూర్, నల్లగుంట, లక్ష్మీదేవిపేట, అడవి రంగాపూర్. నర్సాపూర్ గ్రామాల్లో నైతిల పశువుల పాకలు, అజోల కల్టివేషన్స్, కంపోస్టు పిట్స్, నర్సరీలు, పండ్ల తోటలు, ఇంకుడుగుంతలకు ముగ్గుపోసి ప్రారంభించారు. అనంతరం ఉపాధీ హామీ పనులు వంద రోజులు పూర్తి చేసుకున్న కూలీలను సన్మానించారు. కార్యక్రమంలో ఏపీవో సునీత, ఈసీ సురేశ్, పంచాయతీ కార్యదర్శులు దామోదర్, దుర్గాప్రసాద్, టెక్నికల్ అసిస్టెంట్ కుమార్, సురేశ్, ఫీల్డ్ అసిస్టెంట్లు రామాచారి, రాధిక, భాస్కర్, రైతులు, ఉపాధి కూలీలు పాల్గొన్నారు.

బీజేపీ పాలనపై ఛీకొడుతున్న ప్రజలు

కృష్ణకాలనీ, నవంబర్ 26 : కేంద్రంలో బీజేపీ పాలనను ప్రజలు ఛీకొడుతున్నారని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి క్యాతరాజు సతీశ్‌కుమార్ అన్నారు. బీజేపీ అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఏఐటీయూసీ ఆధ్వర్యంలో మంగళవారం అంబేద్కర్ సెంటర్‌లో ధర్నా నిర్వహించగా సతీశ్‌కుమార్ మాట్లాడారు. కేంద్రంలో బీజేపీ మూడోసారి అధికారంలోకి వచ్చాక ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేట్ పరం చేస్తూ కార్మిక, కర్షక, ప్రజా వ్యతిరేక విధానాలను అవలంభిస్తున్నదన్నారు. సింగరేణి కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ బ్రాంచ్ కార్యదర్శి చంద్రమౌళి, శ్రావణ్, భౌతిక మలాకర్, ఎండీ క్వార్టర్స్ మెరుగు రమేశ్, సింగరేణి కాంట్రాక్ట్ వర్కర్స్, ఏఐటీయూసీ నాయకులు పాల్గొన్నారు.

జాగ్రత్తలు పాటిస్తే వ్యాధులు ధరి చేరవు

మొగుళ్లపల్లి, నవంబర్ 26 : తగిన జాగ్రత్తలు పాటిస్తే వ్యాధులు ధరి చేరకుండా ఉంటాయని పీహెచ్‌సీ వైద్యురాలు నాగరాణి విద్యార్థులకు సూచించారు. మంగళవారం మండలంలోని కొరికిశాల కేజీబీవీ, మోడల్ స్కూల్లో ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించారు. పిల్లలకు పర్సనల్ హైజిన్‌పై సూచనలు చేశారు. హెచ్ఎంలు శైలజ, రాకేశ్, వైద్య సిబ్బంది సునీత, భిక్షపతి, శ్రీలత పాల్గొన్నారు.

గీత కార్మికులకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలి

మంగపేట, అక్టోబర్ 26 : ఏజెన్సీ కల్లు గీత కార్మికులకు సీఎం రేవంత్‌రెడ్డి ఇచ్చిన హామీలు నెరవేర్చాలని గీత కార్మికుల సంఘం జిల్లా కమిటీ సభ్యుడు రంగు సత్యనారాయణగౌడ్ డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో మండల నాయకులు లోడె శ్రీనివాస్‌గౌడ్, రావుల శ్రీనివాస్‌గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఏజెన్సీలో అనాదిగా కల్లు గీత వృత్తి చేస్తున్న కార్మికుల సౌలభ్యాన్ని దృష్టిలో పెట్టుకుని తక్షణమే రద్దు చేసిన సొసైటీలను పునరుద్ధరించాలన్నారు. గీత కార్మికులకు సెఫ్టీ మోకులు అందజేసి, యాభై ఏళ్లు నిండిన వారికి పింఛన్లు ఇవ్వాలని కోరారు. డిసెంబర్ 3న జిల్లా కేంద్రంలో నిర్వహించబోయే సదస్సుకు అధిక సంఖ్యలో గీతకార్మికులు తరలిరావాలని పిలుపునిచ్చారు. ఇందుకు సంబంధించిన కరపత్రాలను ఆవిష్కరించారు. సమావేశంలో బండపల్లి రవిగౌడ్, రావు లసత్యంగౌడ్, పూజారి రాజుగౌడ్, బూర సుధాకర్, చామకూరి కృష్ణగౌడ్, బండి కొమురయ్య, బోనగాని మల్లేశ్, సాంబయ్య, సాయి, రమేశ్, మోడెం మహేశ్, వేణు పాల్గొన్నారు.

అంకితభావంతో విధులు నిర్వర్తించాలి

చిట్యాల, నవంబర్ 26 : నేరాల నియంత్రణకు పోలీసులు అంకిత భావంతో విధులు నిర్వర్తించాలని భూపాలపల్లి డీఎస్పీ సంపత్‌రావు అన్నారు. వార్షిక తనిఖీల్లో భాగంగా మంగళవారం ఆయన స్థానిక పోలీస్ స్టేషన్‌ను సందర్శించారు. పోలీస్ స్టేషన్, సర్కిల్ ఆఫీసులోని రికార్డ్స్, సీడీ ఫైల్స్‌ను తనిఖీ చేశారు. ఎక్కువగా నమోదయ్యే కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. స్టేషన్ పరిసరాలను పరిశీలించి నిర్వహణ, పోలీస్ స్టేషన్లలో 5ఎస్ ఇంప్లిమెంటేషన్, ఫంక్షనల్ వర్టికాల్స్‌ను కోర్ట్ డ్యూటీ, రిసెప్షన్, బీసీ/ పెట్రోల్ మొబైల్, టెక్ టీమ్స్ పనితీరుపై సిబ్బందితో మాట్లాడి వారి సమస్యలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ సైబర్ నేరాలపై ప్రభుత్వం, పోలీస్ శాఖ చేస్తున్న సూచనలు పాటించాలన్నారు. శాంతిభద్రతల పరిరక్షణ, మహిళా సమస్యల పరిష్కారం ప్రాధాన్యతగా విధులుండాలని ఆదేశించారు. భూ విషయాల్లో జోక్యం చేసుకోవద్దని ఆదేశిస్తూ కోర్టుల ద్వారా సమస్యలను పరిష్కరించుకునేలా ప్రజలకు సూచించారు. ఆయన వెంట సీఐ మల్లేశ్ యాదవ్, ఎస్సై శ్రావణ్‌కుమార్, ఎస్సై-2 ఎండీ షాఖాన్, పోలీసు సిబ్బంది ఉన్నారు.

ఆరోగ్యశ్రీ కింద చికిత్స అందిస్తాం..

చిట్యాల, నవంబర్ 26 : మండలకేంద్రానికి చెందిన మాడుగుల వీరేంద్ర (9) చికిత్సకు సహకరిస్తామని ఆరోగ్యశ్రీ ఉమ్మడి జిల్లా అధికారులు తెలిపారు. బాలుడికి క్యాన్సర్ వ్యాధి రావడంతో తమ కుమారుడిని కాపాడాలని తల్లిదండ్రులు వివిధ పత్రికల ద్వారా కోరారు. దీనికి స్పందించిన ఆరోగ్యశ్రీ జిల్లా మేనేజర్ విక్రం, టీం లీడర్ అనిల్ ఆదేశాల మేరకు చిట్యాల సీహెచ్‌సీలో విధులు నిర్వర్తిస్తున్న ఆరోగ్య మిత్ర గుర్రపు రాజమౌళి బుధవారం బాలుడి ఇంటికి వెళ్లి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్నారు. ఆరోగ్యశ్రీ ద్వారా నిమ్స్‌లో ఎలా చికిత్స పొందాలో బాలుడి తల్లి మాడుగుల సంధ్యకు వివరించారు. బాలుడి పరిస్థితిని తెలియజేస్తూ ఆరోగ్యశ్రీ రాష్ట్ర కార్యాలయానికి పంపిస్తామని ఆరోగ్యశ్రీ అధికారులు తెలిపారు.

తల్లిదండ్రులకు పిల్లల అప్పగింత

మొగుళ్లపల్లి, నవంబర్ 26 : చదువుపై ఇష్టం లేక పాఠశాల నుంచి తప్పించుకొని వచ్చిన పిల్లలను పోలీసులు వారి తల్లిదండ్రులకు అప్పగించారు. వివరాలిలా ఉన్నాయి. భూపాలపల్లి మండలం కాసింపల్లి గ్రామానికి చెందిన చెక్క శ్రీచరణ్, చిట్యాల మండలకేంద్రానికి చెందిన మాదాసు సాత్విక్ హనుమకొండ జిల్లా పరకాల శారదా విద్యాలయంలో చదువుతున్నారు. పాఠశాల నుంచి తప్పించుకొని మండలంలోని రంగాపురంలో మంగళవారం తెల్లవారుజామున పెట్రోలింగ్ చేస్తున్న పోలీసులకు అనుమానాస్పదంగా కనిపించారు. ఏఎస్సై రత్నం వారి వివరాలు తెలుసుకొని తల్లిదండ్రులకు సమాచారమిచ్చారు. ఎస్సై బీ అశోక్ మంగళవారం పిల్లలను వారి తల్లి తండ్రులకు అప్పగించారు. ఏఎస్సై రత్నం, హెడ్ కానిస్టేబుల్ సారంగపాణి, హోంగార్డ్ రవికి తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలిపారు.

రోడ్డు పనులకు శంకుస్థాపన చేస్తున్న కలెక్టర్ టీఎస్ దివాకర, పాల్గొన్న పోలీస్ సిబ్బంది

రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన

గోవిందరావుపేట, నవంబర్ 26 : మండలంలోని చల్వాయి శివారులోని 5వ పోలీస్ బెటాలియన్‌లో మంగళవారం కలెక్టర్ టీఎస్ దివాకర రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా కమాండెంట్ టీ అలెక్స్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడారు. రూ.50లక్షల వ్యయంతో అంతర్గత రోడ్డు నిర్మించనున్నట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో అడిషనల్ కమాండెంట్ ఎన్ పెద్దబాబు, అసిస్టెంట్ కమాండెంట్లు అనిల్‌కుమార్, వేణుగోపాల్‌రెడ్డి, రిజర్వు ఇన్‌స్పెక్టర్లు శ్రీనివాస్‌లు, రాంప్రసాద్, అన్న య్యతోపాటు పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

సమర్థవంతంగా ధాన్యం కొనుగోలు చేయాలి

భూపాలపల్లి కలెక్టర్ రాహుల్ శర్మ

గణపురం, నవంబర్ 26 : ధాన్యం కొనుగోళ్లను అధికారులు సమర్థవంతంగా చేపట్టాలని కలెక్టర్ రాహుల్‌శర్మ అన్నారు. మండలంలోని అప్పయ్యపల్లిలో మంగళవారం కొనుగోలు కేంద్రాన్ని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. కేంద్రాల పనితీరు, ట్యాబ్ ఎంట్రీల్లో అలస్యం జరుగకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. మిల్లింగ్ ఎంట్రీలు సకాలంలో చేయడం వల్ల రైతులకు డబ్బులు త్వరగా చెల్లించే వీలు ఉంటుందన్నారు. ఎఫ్‌ఏక్యూ వచ్చిన ధాన్యం కొనుగోలులో జాప్యం చేయొద్దని సూచించారు. కేంద్రాల్లో నిల్వ ఉండటం వల్ల ఇతర రైతులు ధాన్యం ఆరబెట్టడానికి ఇబ్బంది అవుతుందని, కాంటాలు అయిన ధాన్యం వెంటనే రవాణా చేయాలని సూచించారు. అలాగే మండలకేంద్రంలోని జడ్పీ ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని కలెక్టర్ తనిఖీ చేశారు. సరుకులు బాగా లేకపోతే తక్షణమే మార్చాలని, తప్పనిసరి నాణ్యత పాటించాలని సిబ్బందికి సూచించారు. ఆహార తనిఖీలు చేయాలని మండల ప్రత్యేకాధికారులు, తహసీల్దార్, ఎంపీడీవోలకు సూచించారు. ఈ సందర్భంగా విద్యార్థులు కలెక్టర్‌కు మొక్కను అందించి రాజ్యాంగ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

గణపురం : ధాన్యం మ్యాచర్ చూస్తున్న కలెక్టర్

దివ్యాంగుల్లో ఆత్మ విశ్వాసాన్ని వెలికి తీసేందుకే క్రీడలు

కృష్ణకాలనీ : దివ్యాంగుల్లోని ఆత్మవిశ్వాసాన్ని వెలికితీసేందుకు క్రీడలు ఎంతో ఉపయోగపడతాయని కలెక్టర్ రాహుల్‌శర్మ అన్నారు. మంగళవారం సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అంబేద్కర్ క్రీడా మైదానంలో నిర్వహించిన దివ్యాంగుల క్రీడలను కలెక్టర్ ప్రారంభించి మాట్లాడారు. వైకల్యం అనేది శరీరానికే కానీ మనసుకు కాదని, దివ్యాంగుల అద్భుత ప్రతిభను అభినందించారు. కార్యక్రమాల్లో ఆయన వెంట అదనపు కలెక్టర్లు అశోక్‌కుమార్, విజయలక్ష్మి, సంక్షేమ అధికారి చిన్నయ్య, గణపురం మండల ప్రత్యేకాధికారి కుమారస్వామి, డీఆర్డీవో నరేశ్, తహసీల్దార్ సత్యనారాయణ స్వామి, ఎంపీడీవో భాస్కర్, పీఏసీఎస్ చైర్మన్ కుమార్‌యాదవ్, సీఈవో సురేశ్ పాల్గొన్నారు.

కలెక్టరేట్ వద్ద నిరసన

ములుగురూరల్, నవంబర్ 26 : కేంద్ర ప్రభుత్వం రైతాంగానికి ఇచ్చిన హామీలను అమలు చేయాలని సంయుక్త కిషాన్ మోర్చ(ఎస్‌కేఎం) నాయకులు మంగళవారం కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. రైతు సంఘం జిల్లా కార్యదర్శి గఫూర్‌పాషా మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల రైతు, కార్మిక వ్యతిరేక విధానాలపై పోరాటానికి సిద్ధం కావాలని అన్నారు. కార్యక్రమంలో నాయకులు గుండెబోయిన చంద్రయ్య, రత్నం ప్రవీణ్, దేవేందర్, సద్దాంహుస్సేన్, రవీందర్, ఇంజం కొమురయ్య, భరత్, సంతోశ్, బట్టి, రాయమల్లు, వెంకన్న, సాంబయ్య, కొమురయ్య, పాల్గొన్నారు.

సీఐటీయూ ఆధ్వర్యంలో ధర్నా

ఏటూరునాగారం, నవంబర్ 26 : కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న రైతు, కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ మండల కేంద్రంలోని జాతీయ రహదారిపై మంగళవారం సీఐటీయూ, రైతు కార్మిక సంఘాల ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఆయా సంఘాల నాయకులు సాంబశివ, తుమ్మల వెంకటరెడ్డి, దావూద్ మాట్లాడుతూ ప్రజా సంఘాల డిమాండ్లు పరిష్కరించకుంటే ఉద్యమాలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఆయా సంఘాల నాయకులు రత్నం రాజేందర్, పొడిల్ల చిట్టిబాబు, కొప్పుల రఘుపతి, గొంది రాజేశ్, చిరంజీవి, చిన్న, రమేశ్, కృష్ణబాబు, మల్లారెడ్డి, యాకూబ్ పాల్గొన్నారు.

రైతులకు మినప విత్తనాలు పంపిణీ

కన్నాయిగూడెం, నవంబర్ 26 : మండలంలోని సర్వాయి, ఐలాపూర్ గ్రామాలకు చెందిన పోడు రైతులకు మినప విత్తనాలను మంగళవారం వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. ఏవో మహేశ్ మాట్లాడుతూ జాతీయ ఆహార భద్రత పథకంలో భాగంగా వచ్చిన మినప విత్తనాలు ఒక్కో రైతుకు 4కిలోల చొప్పున 45మందికి అందించినట్లు తెలిపారు. ఏఈవో కల్యాణి, గ్రామస్తులు పాల్గొన్నారు.

రామప్పలో స్పెయిన్ దేశస్తులు

వెంకటాపూర్, నవంబర్ 26 : రామప్ప దేవాలయాన్ని మంగళవారం స్పెయిన్‌కు చెందిన రోసియో, అల్బర్ట్‌లు సందర్శించారు. ఈ సందర్భంగా వారు ఆలయంలో సాంప్రదాయ ప్రకారం పూజలు చేయగా అర్చకులు హరిశ్‌శర్మ, ఉమాశంకర్ తీర్థప్రసాదాలు అందజేశారు. ఆలయ విశిష్టత, చరిత్రను టూరిజం గైడ్ ద్వారా తెలుసుకున్నారు. అనంతరం రామప్ప చెరువులో బోటింగ్ చేశారు.

మాలల సింహ గర్జనను విజయవంతం చేయాలి

ఏటూరునాగారం, నవంబర్ 26 : హైదరాబాద్‌లో నిర్వహించే మాలల సింహ గర్జన పోస్టర్‌ను సంఘం నాయకులు మంగళవారం అవిష్కరించారు. ఈసందర్భంగా మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షుడు గంపల శివకుమార్ మాట్లాడుతూ పది లక్షల మందితో సింహగర్జన ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. సింహ గర్జనను విజయవంతం చేయాలని కోరారు. సంఘం నాయకులు వేల్పుల సమ్మక్క, గోస్కుల రాంబాబు, కాళ్ల రామకృష్ణ, మాదిరి రాంబాబు, సురేశ్, పెయ్యల రాకేశ్, నార ప్రశాంత్, సురేశ్, రాములు, బాలరాజు పాల్గొన్నారు.

ఎన్‌హెచ